క్లుప్తంగా

ఆశ్రమంలో వృద్ధులకు బిస్కెట్లు పంపిణీ



బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న రాధారంగా మిత్ర మండలి ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతిని పురస్కరించుకొని రాధారంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో మంగళవారం భవానినగర్‌లోని ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఒక్కొక్కరికి నెలకు సరిపడా బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. దీనికి ముందు వంగవీటి రంగా చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాధారంగా మిత్ర మండలి అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్, వి.జగన్నాథం, రఘు, డాక్టర్ కరుణానిధి, విశ్రాంతి పోలీస్ అధికారి కృష్ణయ్య, అంజిబాబు, రామారావు, చిట్టిబాబు, పార్థసారధి, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు వసంతమ్మ పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న రోడ్లు, డ్రైనేజీల పరిశీలన



రోడ్లు, డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి కల్చరల్: నగర పాలక సంస్థ పరిధిలోని కేశవాయనగుంట, ఎస్‌టీవీ నగర్‌లో నిర్మాణంలోనున్న రోడ్లు, డ్రైనేజీలను మంగళవారం డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ పరిశీలించారు. పనుల్లో నాణ్యత కొరవడకుండా పనులు చేపడుతూ త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.

ఘనంగా సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర నేత పి.హరినాథరెడ్డి

తిరుపతి కల్చరల్: భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు మంగళవారం తిరుపతి నగరంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి జిల్లా కార్యాలయంలో అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం గంధమనేని శివయ్యభవన్‌లో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, నాయకులు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, నదియ, ఉదయ్‌కుమార్, బండి చలపతి, వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

తిరుచానూరులో..

తిరుచానూరు(చంద్రగిరి): సీపీఐ 99 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం తిరుచానూరులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా తిరుచానూరులో సీపీఐ పార్టీ శ్రేణులు పతాకావిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్ చంద్రశేఖర్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఆటో యూనియన్ నాయకులు కనకరాజు, హమాలీ యూనియన్ నాయకులు నాగరాజు, మణి, శ్రీనివాసులు, రాజా, పురుషోత్తం, నాగయ్య, అన్నామలై, హరి, మణి, వడమలై, ఎలుమలై పాల్గొన్నారు.

క్రీడా సంబరం

ఆడుదాం... ఆంధ్రా క్రీడా సంబరాలు తిరుపతి, చంద్రగిరిలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తిరుపతి డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆడుదాం.. ఆంధ్రా క్రీడాపోటీలను ప్రారంభించారు. అన్ని సచివాలయాల పరిధిలో వేలాది మంది క్రీడాకారులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలు ఆయా అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయాల స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్లను అధికారులు గుర్తించారు. త్వరలోనే సచివాలయాల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నారు. - తిరుపతి రూరల్

సరదాగా బ్యాడ్మింటన్ ఆడుతున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం







బ్యాడ్మింటన్ ఆడుతున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి



క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ఆకట్టుకున్న ఫ్లెక్సీ

తుమ్మలగుంటలో..

చంద్రగిరి: తుమ్మలగుంట కేవీఎస్ గ్రౌండ్స్‌లో జరిగిన 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా సంబరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాయ్స్ అండ్ గర్ల్స్‌చిత్తూరు డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందజేశారు.

ఆర్‌సీ పురంలో...

రామచంద్రాపురం: మండలంలోని 11 సచివాలయాల పరిధిలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా నెత్తకుప్పం, సీరామాపురం, కేవీపురం, సారకాలయపాలెం గ్రామాల్లోని క్రీడా ప్రాంగణాలలో బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను సచివాలయాల వారీగా జట్లను ఎంపిక చేశారు. అనంతరం వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని గ్రామీణ క్రీడాకారులు ఉపయోగించుకుని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఎంఈఓ మార్కొండయ్య నాయుడు, పీఈటీ సుబ్రమణ్యంరెడ్డి, పీడీలు గోపినాథ్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



క్రీడా సామగ్రి అందజేస్తున్న, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పాకాలలో..

పాకాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. మంగళవారం ఎంపీపీ లోకనాథం, జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి సమక్షంలో ఎంపీడీఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రతీ సచివాలయం పరిధిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ప్రతీ ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోరారు. సర్పంచ్ కస్తూరి, వైస్ సర్పంచ్ ప్రకాష్‌రెడ్డి, ఈఓ మోతి, లోకనాథం, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.



పోటీలకు ఎంపికైన పిళ్లారికోన ఎస్టీ క్రికెట్ జట్టు



ఆడుదాం ఆంధ్రలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పున్నమి వెన్నెల్లో కల్యాణ వెంకన్న

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు మంగళవారం రాత్రి గరుడ వాహనంపై భక్తులను అనుగ్రహించారు. ధనుర్మాసం పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామున స్వామివారిని తిరుప్పావై సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. తదుపరి స్వామివారికి అభిషేక సేవను నిర్వహించి, మరకత మాణిక్యాలు, వజ్రవైఢూర్యాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి సాయంత్రం ఆలయ ఆవరణలో విద్యుత్ కాంతుల నడుమ స్వామివారికి ఊంజల్ సేవను కనుల పండువగా నిర్వహించారు. అనంతరం గోవిందుడు తనకు ప్రీతిపాత్రమైన గరుడునిపై ఆశీనులై నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గరుడ వాహనంపై దర్శమిస్తున్న గోవిందుడు

వేడుకగా మహా చండీ హోమం

తిరుపతి కల్చరల్: పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మంగళవారం మహా చండీ హోమం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన యాగశాలలో మహా చండీహోమం చేపట్టారు. ఉదయం 8.30 నుంచి ఆరంభమైన అమ్మవారి మహా చండీ హోమం 11.45 గంటలకు చేపట్టిన పూర్ణాహుతితో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, పూజలు చేసి, భక్తి శ్రద్ధలతో అమ్మవారిని కొలిచారు. మహా చండీ హోమంలో పాల్గొన్న భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, ఈవో కె.మమత, పాలక మండలి సభ్యులు టి.వెంకటేశ్వరరావు, పి.ధనశేఖర్, టి.భారతి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



గంగమ్మ ఆలయంలో మహా చండీ హోమం చేపడుతున్న అర్చకులు, అధికారులు

మార్కెట్ యార్డు నూతన కమిటీ నియామకం

చంద్రగిరి: మార్కెట్ యార్డు నూతన కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జీఓ విడుదల చేసింది. ఇంతకముందు ఉన్న కమిటీ కాల పరిమితి ముగియడంతో ఇటీవల ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.

నూతన కమిటీ సభ్యులు

మార్కెట్ యార్డు గౌరవ అధ్యక్షుడిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, అధ్యక్షుడిగా కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా చేగు గోవర్ధన్ గుప్తా, సభ్యులుగా దాసరయ్యగారి మమత, ఉమ్మాడి సురేఖ, మహ్మద్ హుస్సేన్, తలారి సుజాత, పి.ఉమాదేవి, కె.రవీంద్రనాథ్ రెడ్డి, బి.ప్రశాంతి. సి.సరస్వతి, సి.మనోహర్ రెడ్డి, పి.మల్లికార్జున, బావాజాన్, భువనేశ్వరి, కె.మదన్ మోహన్ రెడ్డిలతో పాటు చంద్రగిరి సర్పంచ్ ముదికుప్పం రూపరామ్మూర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, కొత్తపేట పీఏసీఎస్ అధ్యక్షులను సభ్యులుగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

తుడా చైర్మన్‌కు సత్కారం

చంద్రగిరి మార్కెట్ యార్డు నూతన కమిటీగా ఏర్పాటుకు కృషి చేసిన తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని మార్కెట్ యార్డు నూతన అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చేగు గోవర్ధన్ గుప్తా మంగళవారం కమిటీ సభ్యులతో కలసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. చంద్రగిరి కేంద్రంగా చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాలతో ఏర్పడిన నూతన కమిటీ అనేక సంస్కరణలను తీసుకురావాలని ఆయన సూచించారు. ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డిలతోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని సత్కరిస్తున్న నూతన మార్కెట్ యార్డు కమిటీ





నాటుకుంటున్న ఆశలు!

ఇటీవల మిచాంగ్ తుపాన్ కలకలం సృష్టించింది. పెట్టిన పంటను పొట్టన పెట్టుకుంది. అన్నదాతకు తీరని నిరాశను మిగిల్చింది. ఆశ చావని రైతన్నలు ప్రభుత్వ చొరవతో మళ్లీ పంట సాగుకు సమయాత్తమయ్యారు. దుక్కిదున్ని..నార్లుపోసి.. నాట్లు వేస్తూ బిజీబిజీగా కనిపించారు. ఈ దృశ్యాలు ఏర్పేడు–శ్రీకాళహస్తి మధ్య 'సాక్షి'క్లిక్ మనిపించింది. – సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

